

సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్

గోకుల్‌ఫ్లాట్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

మియాపూర్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం మాదాపూర్ డివిజన్ గోకుల్‌ఫ్లాట్స్‌లో సీసీరోడ్డు పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే (సీడీపీ) నిధులతో శంకరయ్యయాదవ్ పార్కులో పూర్తైన సుందరీకరణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గోకుల్ ఫ్లాట్స్ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన అంతర్గత సీసీరోడ్డు పనులను దశలవారీగా పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో సాంబశివరావు, బ్రిక్ శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్, పితాని శ్రీనివాస్, సంజీవరెడ్డి, శివాజీ, బృందారావు, సాంబయ్య, ప్రభాకర్, కృష్ణ, అష్రాఫ్, కరీం తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: జగదీశ్వర్‌గౌడ్



అంజయ్యనగర్‌లో సమస్యలు పరిశీలిస్తున్న జగదీశ్వర్‌గౌడ్

గచ్చిబౌలి, సెప్టెంబర్17 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఏ సమస్య ఉన్నా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన కొండాపూర్ డివిజన్ అంజయ్యనగర్‌లో నెలకొన్న సమస్యలను స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు కాలనీలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన ఆయన ప్రాధాన్యతా క్రమంలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విక్రమ్‌చారి, చెన్నయ్యసాగర్, శివగౌడ్, లక్ష్మీబాయి, నాగరాజ్ పాల్గొన్నారు.

లక్కీడ్రాలో హోండా యాక్టీవాను గెలుచుకున్న భక్తురాలు



సునీతకు బైక్ కీని అందజేస్తున్న నర్సింహ్మాయాదవ్

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ అంజయ్యనగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద నిర్వహించిన లక్కీడ్రాలో ఓ భక్తురాలు హోండా యాక్టీవా ద్విచక్ర వాహనాన్ని గెలుచుకుంది. ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మాయాదవ్ లక్కీ డ్రా తీసి 12 మందిని విజేతలను ఎంపిక చేశారు. వీరిలో నిజామాబాద్‌కు చెందిన సునీత అనే మహిళ హోండా యాక్టీవా ద్విచక వాహనాన్ని గెలుపొందడంతో కార్పొరేటర్ ఆమెకు బైకును అందజేశారు. మిగిలిన 11 మంది విజేతలు మిక్సీ గ్రైండర్, సీలింగ్ ఫ్యాన్లను బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వంద రూపాయలు స్వామి వారికి కానుకగా చెల్లించి యాక్టీవా బైక్‌ను గెలుచుకున్నట్లు తెలిపారు. అంతకు ముందు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మంగళవారం గణేశుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఈటలను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఫిరోజ్‌ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బోయినపల్లి రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మన్ మక్కల సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్‌రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నరేందర్‌గౌడ్, కర్రె జంగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కనకరాజు పాల్గొన్నారు.



కార్యక్రమంలో కార్పొరేటర్ మంజులరెడ్డి, డీసీ మోహన్‌రెడ్డి

చందానగర్‌లో స్వచ్ఛత సేవ

చందానగర్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): శుభ్రమైన ఇల్లు పరిశుభ్రమైన పరిసరాలు ఇదే స్వచ్ఛమైన మన దేశమని కార్పొరేటర్ మంజులరెడ్డి అన్నారు. మంగళవారం చందానగర్ డివిజన్ పరిధిలో ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన స్వచ్ఛత సేవ కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

సేవ చేసే వారిని రోటరీలోకి ఆహ్వానిద్దాం

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): సమాజానికి సేవ చేయాలని ఉన్నా ఎలా చేయాలి? ఎవరి ద్వారా చేయాలి అన్నది తెలియక ఇబ్బంది పడుతున్న సేవాదృక్పథం గల వారిని రోటరీ క్లబ్‌లోకి ఆహ్వానించాలని క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ 3150 డిస్ట్రిక్ గవర్నర్ కె.శరత్ చౌదరి పిలుపునిచ్చారు. ఈ మేరకు కేపీహెచ్‌బీలో రోటరీ క్లబ్ డైరెక్టర్లు, సభ్యులతో సమావేశమై రానున్న ఏడాదికి సంబంధించి చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ రమణిరావు, డిప్యూటీ గవర్నర్ బీబో శ్రీనివాస్, అధ్యక్షుడు డా.కె.శ్రీనివాసరావు, కార్యదర్శి డి.శివరామకృష్ణారావు, కోశాధికారి డా.కేఆర్ఎన్ కిరణ్‌కుమార్, రోటరీ చార్టెడ్ ప్రెసిడెంట్ కె.వేణుబాబు, ప్రెసిడెంట్ ఎలెక్ట్ పీవీఎస్ రవీంద్ర వర్మ, డైరెక్టర్ మెడెపూడి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గణపయ్య లడ్డూకు యమాక్రేజ్

(జోన్‌బృందం, ఆంధ్రజ్యోతి)

గణపయ్య లడ్డూలకు భక్తులు పోటీపడ్డారు. అపార్ట్‌మెంట్‌లతో పాటు గేటెడ్ కమ్యూనిటీల్లోనూ గణపయ్య లడ్డూ తీసుకుంటే మంచి జరుగుతుందనే సెంటిమెంట్‌తోనే అధిక ధరకు వేలం పాడుకుంటున్నారని నిర్వాహకులు తెలిపారు.

- బాలాజీనగర్ డివిజన్ సేవాలాల్‌నగర్ బొజ్జ గణపయ్య లడ్డూను వేలంలో రూ.9,02,000లకు పి.రమేష్ దక్కించుకున్నారు.
- జనని రెసిడెన్సీ ఆదిత్యనగర్ కొలువైన విఘ్నేశ్వరుని లడ్డూ వేలంలో రూ.1,15,000 దక్కించుకున్న పాకలపటి గోపాలకృష్ణ.
- ఆల్విన్‌కాలనీ డివిజన్ జనని రెసిడెన్సీ ఆదిత్యనగర్ పాకలపటి గోపాలకృష్ణ రూ.1,15,000లకు లడ్డూ దక్కించుకున్నారు.
- నానక్‌రాంగూడలోని జై బంగారు మైసమ్మయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూని గ్రామస్తులు సుదర్శన్‌రెడ్డి, సాయిరెడ్డి రూ.5.05 లక్షలకు దక్కించుకున్నారు.
- కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్ ఎస్సార్‌నాయక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక లడ్డూని వేలం పాటలో పీవీ.భాస్కర్‌రెడ్డి రూ.3,85,000లకు సొంత చేసుకున్నారు.
- రంగారెడ్డినగర్‌లోని హనుమాన్ దేవాలయం వద్ద నిర్వహించిన లడ్డూను వేలం పాటలో రూ. 1,76,000లకు శోభా, సంజయ్‌లు దక్కించు కున్నారు.
- కేపీహెచ్‌బీ సర్దార్‌పటేల్‌నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడి లడ్డూను రూ.5,04,000లకు ఎం.బాలాజీ దక్కించుకున్నాడు.
- కేపీహెచ్‌బీ మూడోఫేజ్ ఎల్ఐజీ ఫ్లాట్స్‌లో శ్రీసాయి గణేశా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడి లడ్డూను రూ.2 లక్షలకు పాండవ్య అనే మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కైవసం చేసుకున్నారు.
- మూసాపేట్ శక్తినగర్‌లో ఏర్పాటు చేసిన లంబోదరుడి లడ్డూని రూ.3 లక్షలకు లోకేష్, చిన్నలడ్డూని రూ.65 వేలకు పాండు రంగారెడ్డి దక్కించుకున్నారు.
- కేపీహెచ్‌బీ ఆరోఫేజ్ ఇండోర్ స్టేడియం గ్రౌండ్‌లో మహవీర్ అసోసియేషన్ 12వ వార్షికోత్సవాల్లో లంబోదరుడి లడ్డూ వేలంలో రామ్‌భూపాల్‌రెడ్డి, రూ. 1,02,116 చిన్న లడ్డు రూ.60,001కు మల్లేష్ కైవసం చేసుకున్నారు.
- బాలాజీనగర్ డివిజన్ సైబర్‌సిటీ మెరీనా స్కైస్ గేటెడ్ కమ్యూనిటీలో గణనాథుడు లడ్డును వేలంలో రూ.3,30,000 విశ్వనాథ్‌రెడ్డి దక్కించుకున్నారు.
- కేపీహెచ్‌బీ ఆరోఫేజ్ పీవీఎన్ఆర్ పార్కు వాకర్స్ అసోసియేషన్ లంబోదరుడి లడ్డూను వేలంలో రూ.4,01,116కు శివప్రసాద్‌రెడ్డి దక్కించుకున్నారు.
- కేపీహెచ్‌బీ రమ్యగ్రౌండ్‌లో లంబోదరుడి లడ్డూను బిల్డర్ గంధం రాజు, భానుప్రకాష్ రూ.3,10,000లకు దక్కించుకున్నారు. రెండో లడ్డూ వార్డు మెంబర్ పొడుగు అప్పారావు రూ.99,999లకు చేజిక్కించుకున్నారు.

బైబై గణేశా..

- ఘనంగా గణనాథుడికి వీడ్కోలు పలికిన భక్తులు



మాదాపూర్ డివిజన్ గోకుల్ ఫ్లాట్స్‌లో గణనాథుడి పూజల్లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

(జోన్‌బృందం, ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గణేశుల నిమజ్జనాలు వైభవోపేతంగా మంగళవారం నిర్వహించారు. అందంగా అలంకరించిన వాహనాల్లో బొజ్జగణపయ్యను ప్రతిష్ఠించి వైభవంగా చెరువులకు తరలించారు. శోభాయాత్ర పొడవునా కళాకారుల డప్పు వాయిద్యాలు, యువత నృత్యాలు, కోలాటాలతో నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మియాపూర్ గుర్నాథం చెరువు కొలను, హఫీజ్‌పేట కాదమ్మ కుంట చెరువు, గంగారం పెద్దచెరువు కొలను, రాయదుర్గం, కొండాపూర్, మాదాపూర్, లింగంపల్లి, నానక్‌రాంగూడ ప్రాంతాల్లోని వేలాది గణపయ్య ప్రతిమలను ఆయా ప్రాంతాల్లో ఉన్నచెరువుల్లో నిమజ్జనం చేశారు. కొలన్ల వద్ద నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జై గణేశా.. జైజై గణేశా అంటూ నినాదాలతో వచ్చిన భక్తులు.. నిమజ్జన సమయంలో బైబై గణేశా అంటూ వీడ్కోలు పలికి వెనుదిరిగారు.

- రాయదుర్గం మల్కంచెరువు కోనేరులో మంగళవారం వరకు 70 వినాయకులను నిమజ్జనం చేశారు.
- ఓల్డుబోయినపల్లి డివిజన్ హస్మత్‌పేట బోయిన్ చెరువు వద్ద నిమజ్జనానికి భారీ సంఖ్యలో వినాయక విగ్రహాలు తరలివస్తున్నాయి. నిమజ్జనం కోసం రెండు భారీ క్రేన్లను ఏర్పాటు చేశారు. మూడో రోజు నుంచి మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు 2,400 విగ్రహాలు నిమజ్జనమైనట్లు అధికారులు తెలిపారు.



గణపయ్య చేతిలో బాలుడు



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భక్తుల కోలాహలం మధ్య తల్లిఒడికి చేరేందుకు వెళ్తున్న గణపయ్య



బోయిన్ చెరువు వద్ద నిమజ్జనానికి వచ్చిన భక్తుల సందడి

● శోభాయమానంగా ఐడీఎల్ ట్యాంక్

గణనాథుల మహా నిమజ్జనాలతో కూకట్‌పల్లి ఐటీఎల్ ట్యాంక్ (రంగదాముని చెరువు) భక్తులతో శోభాయమానంగా మారింది. మూసాపేట్ భారీ గణనాథుడు, ముష్కిపేట్ లంబోదరుడు, సేవాలాల్‌నగర్ బొజ్జ గణపయ్య శోభాయాత్ర, డప్పులు, కళాకారుల నృత్యాలు, మేళ తాళాలతో ఆ ప్రాంతమంతా సందడి వాతావరణం కనిపించింది.



గాజులరామారం బతుకమ్మ బండలో పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో గణపతిపూజ, కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు



అల్లాపూర్ సొసైటీలో విఘ్నేశ్వరుడి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



గాజులరామారం బాలయ్య బస్తీలో వినాయకుడు నిమజ్జనానికి బయలుదేరే ముందు..



బాలానగర్ డివిజన్ దిల్‌కుష్‌నగర్‌లోని గణేశ్ పూజలో కాంగ్రెస్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, ఫిషర్మెన్ కమిటీ జిల్లా వైస్ చైర్మన్ నరేందర్, సంపత్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్



దయార్‌గూడ, బాలానగర్ ప్రాంతాల గణేశ్ మండపాలలో ఉన్న గణనాథుడికి పూజలు నిర్వహించిన కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌తో గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, బచ్చుమల్లి, తదితరులు



క్రేన్ సహాయంతో గణనాథుడిని కొలనులో నిమజ్జనం చేస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది



జీడిమెట్ల డివిజన్‌లోని సీపీఆర్‌కాలనీ, దత్తసాయి రెసిడెన్సీలో గణేశుడికి పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కెఎం ప్రతాప్‌గౌడ్



వివేకానందనగర్ డివిజన్‌లో గణనాథుడి పూజల్లో కార్పొరేటర్ రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు



కూకట్‌పల్లిలో గణనాథుడి పూజల్లో పాల్గొన్న కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ తదితరులు



లింగంపల్లి తుల్జాభవాని ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడి పూజల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్

సీఎం తీరుకు నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకాలు



తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన మహిళలు

బాలానగర్, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనల మేరకు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి శోభనా బస్టాపు సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల మనోబావాలను దెబ్బ తీసే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి తీరు ఉన్నదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రటరీ మహ్మద్ ఖాజ, సీనియర్ నాయకుడు మందడి సుధాకర్‌రెడ్డి, కృష్ణమూర్తి, ఎలిజాల యాదగిరి, బాబ, నాగేష్, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌ముదిరాజ్, మహిళా నేతలు సుధారెడ్డి, అప్సర పాల్గొన్నారు.

- సుభాష్‌నగర్‌లో తెలంగాణా తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నేతలు, మాజీ కార్పొరేటర్ జి.సురేష్ రెడ్డి క్షీరాభిషేకం చేశారు.
- **గాజులరామారం:** బండలో తెలంగాణతల్లి విగ్రహానికి నాయకులతో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ క్షీరాభిషేకం చేశారు.
- మాజీ ప్రధాని విగ్రహం ఏర్పాటు చెయ్యడంతో పద్మానగర్ రింగ్ రోడ్డులో తల్లి తెలంగాణ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు.
- సచివాలయం ముందు రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకంగా రంగారెడ్డినగర్ డివిజన్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి కార్పొరేటర్ బి.విజయ్‌శేఖర్‌గౌడ్ క్షీరాభిషేకం చేసి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినం



జీడిమెట్ల డివిజన్‌లోని అయోధ్యనగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్‌సింహారెడ్డి

జోన్‌బృందం, (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జంటసర్కిళ్లు కుత్బుల్లాపూర్, గాజులరామారం శివారు మున్సిపల్స్ పరిధిలో బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు.

పేట్‌బషీరాబాద్: తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల డివిజన్‌లోని అయోధ్యనగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్‌సింహారెడ్డి.

జీడిమెట్ల: కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన తెలంగాణా విమోచన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి ఎస్.మల్లారెడ్డి, నాయకులు.

పటేల్ చొరవతో విముక్తి

బాలానగర్: తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేకు కట్‌చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ శ్రీకర్‌రావు, ప్రీతంరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



సూరారంలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తో మహిళలు

షాపూర్‌నగర్, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీల్లో విశ్వకర్మ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సూరారం జగద్గిరిగుట్ట, చింతల్ డివిజన్‌ల్లో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీల ఆధ్వర్యంలో సూరారం డివిజన్ పరిధిలోని శివాలయనగర్‌లో, చింతల్ డివిజన్ సాయికాలనీలో, జీడిమెట్ల డివిజన్ వెన్నెలగడ్డ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞం కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కె.జగన్, ఎం.సత్యనారాయణ, రషీదాబేగం, కిషోర్‌చారి, వెంకటేష్‌చారి, ఉపేంద్రచారి, బ్రహ్మేందర్ చారి, ఎస్వీఎన్ చారి, కేశాచారి పాల్గొన్నారు.

● కల్యాణ్‌నగర్ కట్టమైసమ్మ ఆలయంలో..

బాలానగర్: బాలానగర్ డివిజన్ కల్యాణ్‌నగర్ కట్టమైసమ్మ ఆలయంలో జరిగిన విశ్వకర్మ యజ్ఞమహోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పూజల అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వసంత్‌రావుచారి, బాలకృష్ణచారి, జయరాములు చారి, మొనప్పచారి, బీఆర్ఎస్ నాయకులు ఖాజ, కృష్ణమూర్తి, మనోహర్‌రెడ్డి, చంద్రపాల్, తుషార్ పాల్గొన్నారు.



విశ్వకర్మ జయంతి కమిటీ సభ్యులతో పూజలు చేస్తున్న కార్పొరేటర్

● ఓల్డుబోయినపల్లి భవానీనగర్‌లో..

ఓల్డుబోయినపల్లి: ఓల్డుబోయినపల్లి డివిజన్ భవానీనగర్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు విశ్వకర్ముడికి ప్రత్యేక పూజలు, విశ్వకర్మ యజ్ఞాలను నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వకర్మ కమిటీ అధ్యక్షుడు పిట్టంపల్లి రామలింగస్వామి చారి, సెక్రటరీ సాయన్నచారి, కోశాధికారి రవీంద్రచారి, శ్రీశైలంచారి, బీఆర్ఎస్ నాయకులు కర్రె జంగయ్య, గడ్డం నర్సింహ్మ, హరినాథ్, కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన



కొండాపూర్ పోలీస్ బెటాలియన్‌లో జెండావిష్కరిస్తున్న కమాండెంట్ సన్ని

గచ్చిబౌలి, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజాపాలనను శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి జెండాను ఎగురవేశారు. కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలో డాక్టర్ చంద్రకృష్ణ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకారెడ్డి, 8వ బెటాలియన్‌లో కమాండెంట్ సన్ని జాతీయ జెండాలను ఎగురవేశారు.

- ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ మండల కార్యాలయంలో తహశీల్దార్ అబ్దుల్‌రెహ్మాన్ సిబ్బందితో జాతీయ జెండాను ఎగుర వేశారు.
- మున్సిపాలిటీలోని కమిషనర్ సత్యనారాయణ, ఎమ్మార్వో అబ్దుల్ మతిన్, అధికారులతో కలిసి దుండిగల్ చైర్‌పర్సన్ సుంకరి కృష్ణవేణి జాతీయ జెండాను ఎగుర వేశారు.
- కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం వద్ద తెలంగాణా ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా డీసీ నర్సింహ జెండా ఆవిష్కరణ చేశారు.
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కొంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట చైర్మన్ సన్నా శ్రీశైలంయాదవ్, కమిషనర్ శ్రీహరి, వైస్ చైర్మన్ గంగయ్యలు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు.

హరితవనం, కేఆర్‌సీఆర్ కాలనీల్లో లడ్డూ వేలం



లడ్డూను దక్కించుకున్న భక్తులు

నిజాంపేట్, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని హరితవనం కాలనీ, కేఆర్‌సీఆర్ కాలనీల్లో వినాయక లడ్డూ వేలం పాట మంగళవారం నిర్వహించారు. ఈ వేలం పాటలో పెద్ద లడ్డూను రూ.3,24,000లకు విజయలక్ష్మి సుబ్బారావు దంపతులు దక్కించుకోగా, మహిళల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక లడ్డూని వేలం పాట నిర్వహించగా అనూరాధ, కృష్ణమోహన్ దంపతులు రూ. 2,75,000లకు దక్కించుకున్నారు. ఈ సంవత్సరం యూత్ సభ్యుల కోసం నిర్వ హించిన లడ్డూను వేలం పాటలో సాయి రెసిడెన్సీనికి చెందిన దబ్బర హర్షవర్ధన్ రూ.1,26,000లకు తీసుకోగా, వినాయకుని దగ్గర నిర్వహించిన వెండి కళశాన్ని రూ.74,000లకు సౌమ్య, పవన్‌కుమార్‌లు దక్కించుకున్నారు.

ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు



మందులు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

హైదర్‌నగర్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కూకట్‌పల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్‌సీ లాబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్, బీజేపీ నాయకులు డాక్టర్ ఏలూరి రాజేశ్వరి ఆశ్రమంలో వృద్ధులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ గతంలో ఎన్నడూ లేని విధంగా అద్భుతమైన పురోభివృద్ధితో ముందుకెళ్తుందన్నారు. ఆయన సంస్కరణ ఫలితంగా నేడు దేశంలో జీపీడీ వృద్ధిరేటు పెరిగిందన్నారు. నాయకులు రామచంద్రారెడ్డి, ఎస్‌వీఎస్‌రెడ్డి, ఎస్.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

అల్లాపూర్: భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని అల్లాపూర్ డివిజన్ వివేకానందనగర్‌లో పలువురు వేడుకలు జరుపుకున్నారు. స్వామి వివేకానంద విగ్రహం వద్ద జరిగిన సమావేశంలో బీజేపీ సీనియర్ నేత వెంకటరాంరెడ్డి, గోనెల సుదర్శన్ ముదిరాజ్, జి.కాశీనాథ్, డి.సంజీవ, రమేశ్, సుబ్బారావు, రాంబాబు, గౌతమ్ పాల్గొని దేశానికి చేస్తున్న సేవలను కొనియాడారు.